క్లుప్తంగా

రామారావు కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు

చిలుకూరు : చిలుకూరు గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు వల్లపుదాసు రామారావు ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. దీంతో గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు ఐక్యంగా సేకరించిన రూ.90 వేలను ఆదివారం రామారావు కుటుంబానికి అందజేసి చేయూత నందించారు. అలాగే చిలుకూరుకు చెందిన కొండా రాంబాబు రూ.5 వేలు, కొల్లు కోటేశ్వరరావు రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ అమరగాని కృష్ణయ్య, ఎక్సైజ్ ఎస్‌ఐ సైదులు, ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య, మట్టపల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ దొంతగాని రాములుగౌడ్, కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు, గౌడ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గాయపడిన గీత కార్మికుడికి చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న కృష్ణయ్యగౌడ్

మోతె : మండల పరిధిలోని రాఘవాపురం గ్రామానికి చెందిన తాళ్లపల్లి సత్యనారాయణ తాటి చెట్టుపై నుంచి కింద పడి తీవ్ర గాయాల పాలై నడవలేని స్థితిలో మంచాన పడ్డాడు. దీంతో విజిలెన్స్ డీఎస్పీ అమరగాని కృష్ణయ్య (అమరగాని ఫౌండేషన్) సహకారంతో బీసీ కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ.15000ల విలువ గల చెక్కును అమరగాని కృష్ణయ్య ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గీత కార్మికుడు గీత కార్మికుల సంఘం సభ్యత్వం పొంది ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండాల గంగులు, ఎంపీటీసీ మద్ది మధుసుదన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బట్టిపెల్లి నాగమల్లయ్యగౌడ్, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, కారింగుల జానయ్య, కోల లింగయ్య, దుశ్చర్ల ప్రకాశం, కోల ఉపేందర్ గౌడ్, రవి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

రూ.1.50 లక్షల విరాళం



ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సైదేశ్వర్‌రావు

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయానికి టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి ముత్తినేని సైదేశ్వర్‌రావు ఆదివారం రూ.1.50 లక్షల విరాళం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొండా సోమయ్య, జిల్లా, మండల నాయకులు ఉప్పగండ్ల శ్రీను, కొల్లు సత్యనారాయణ, పట్టా నాగరాజు, పుల్లారావు, మస్తాన్, శ్రీను, ఖాజా, రామయ్య పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణపై కేసీఆర్ సంతకం హర్షణీయం

హుజూర్‌నగర్ : సీఎం కేసీఆర్ నూతన సచివాలయంలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ క్రమబద్ధీకరణపై తొలి సంతకం చేయడం హర్షణీయమని తెలంగాణ ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్- 711 జిల్లా అధ్యక్షుడు మారం హేమచందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఉద్యమ కాలంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్‌తో పాటు అందుకు సహకరించిన వారందరికీ జిల్లా సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

రాంపల్లి చక్రంకు నివాళి

నడిగూడెం : మండల పరిధిలోని చాకిరాలకు చెందిన రిటైర్డు వ్యాయామ ఉపాధ్యాయుడు రాంపల్లి చక్రం (70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆదివారం గ్రామంలో నిర్వహించిన సంతాప సభలో పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, ఎం.రాములు, సత్యనారాయణ, ఆంజనేయులు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో అభివృద్ధి శూన్యం

పాలకవీడు : ఎనిమిదేండ్ల కాలంలో మోదీ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి శూన్యమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు ఆదివారం ఆరోపించారు. మన్ కీ బాత్ కార్యక్రమం వంద ఎపిసోడ్‌లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకోవడం అవివేకమన్నారు. మన్ కీ బాత్ వంద ఎపిసోడ్‌లతో వెయ్యి కోట్ల ప్రజాధనం వృథా చేశారే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి నిత్యావసర ధరలు మూడింతలు పెరిగాయని, అంబానీ, అదానీ ఆస్తులు పదిరెట్లు పెరిగాయన్నారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులా పట్టణ శివారులు

- చికెన్, చేపల వ్యర్థాలు, ఖాళీ కొబ్బరి బోండాలు పారబోస్తున్న దుకాణదారులు
- దుర్గంధం వెదజల్లుతున్న రహదారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



కోదాడ పరిధిలో సర్వీస్ రోడ్డు పక్కన పడేసిన వ్యర్థాలు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ శివారులు, సర్వీస్ రోడ్లు డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. పట్టణంలో మున్సిపాలిటీ సిబ్బంది ఆటోల్లో చెత్తసేకరణ చేస్తున్నప్పటికీ పలువురు వ్యాపారులు మాత్రం చెత్తను వారికి ఇవ్వకుండా రోడ్ల వెంట పడేస్తున్నారు. దీంతో రహదారులకు ఇరువైపులా చెత్తచెదారం పేరుకుపోతోంది. ముఖ్యంగా పట్టణంలోని కొన్ని చికెన్ సెంటర్ల యజమానులు, కొబ్బరి బోండాలు విక్రయించే వారితో పాటు మరి కొంతమంది ఇళ్లలోని పాత దుస్తులు, చెత్తను మున్సిపాలిటీ వాహనాలు వచ్చినపుడు ఇవ్వకుండా వారి ఇష్టానుసారం పట్టణ శివారుల్లో, జాతీయ రహదారి పక్కన గల సర్వీస్ రోడ్ల వెంట వేస్తున్నారు. దీంతో రోడ్ల వెంట చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

దుర్వాసనతో ఇబ్బందులు

పట్టణ పరిధిలోని హైవే పక్కన గల సర్వీస్ రోడ్ల వెంట చెత్తచెదారాలతో పాటు చికెన్, ఫిష్ మార్కెట్‌ల నుంచి వచ్చే వ్యర్థాలు వేస్తున్నారు. దీంతో రోడ్డు వెంట వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు వాసనకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా హుజూర్‌నగర్ రోడ్డు బైపాస్ పక్కన గల విజయవాడ వైపు వేళ్లే రెండు వైపుల గల సర్వీస్ రోడ్లను కొందరు వ్యాపారులు పూర్తిగా డంపింగ్ యార్డులా మార్చేశారు. ఇక కోదాడ పట్టణంలోకి వెళ్లే మార్గంలో గల చేపలు, చికెన్ దుకాణదారులు వాటి నుంచి వచ్చే వ్య ర్థాలను పట్టణానికి దూరంగా డంప్ చేయాల్సి ఉన్నా అలా చేయకుండా ఉదయం ఏడులోపు సాయంత్రం ఆరు తర్వాత ఆటోల్లో తీసుకువచ్చి రోడ్డు వెంటనే పారబోస్తున్నారు. ఆ వ్యర్థాలు కుళ్లి భరించలేని కంపు కొడుతున్నాయి. దీంతో వాహనదారులు ఆ దారి గుండా ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. అవేకాకుండా తాగేసిన కొబ్బరి బొండాలు, కుళ్లిపోయిన పండ్లు, పలు వ్యర్థాలను కూడా ఇక్కడే వేస్తున్నారు. దీంతో పాటుగా అనంతగిరి రోడ్డు, కొమరబండ, గుడిబండ రోడ్డు శివారు, మేళ్లచెరువు బైపాస్ రోడ్డు పక్కన కూడా ఇదే మాదిరిగా చెత్తచెదారం పారబోస్తున్నారు. కావున సంబంధిత అధి కారులు ప్రత్యేక చొరవ తీసుకుని చెత్తచెదారాలను రోడ్ల వెంట వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దుర్గంధం వెదజల్లుతోంది



హుజూర్‌నగర్ బైపాస్ పక్కన ఉన్న సర్వీస్ రోడ్డులో వ్యర్థాలు వేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో రోడ్డు వెంట ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. చికెన్, చేపల వ్యర్థాలు, అలాగే అవి శుభ్రం చేయగా వచ్చిన నీటిని కూడా రోడ్డు వెంట పారబోయడంతో వాసన తీవ్రంగా ఉంది. సర్వీస్‌రోడ్లతో పాటు శివారుల్లో చెత్తను వేసి అపరిశుభ్రత వాతావరణం కలిగిస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.

– బర్మావత్ సీతారాంసింగ్, కోదాడ

సేవా కార్యక్రమాల్లో ప్రథమ స్థానం



చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేస్తున్న వాసవీ, వనితా క్లబ్‌ల మహిళలు

నేరేడుచర్ల : సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి నేరేడుచర్ల వాసవీ, వనితా క్లబ్‌లు సేవా కార్యక్రమాల్లో ప్రథమ స్థానంలో నిలిచాయని వాసవీ క్లబ్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి అన్నారు. ఆదివారం వాసవీ మాత జయంతి సందర్భంగా వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో నేరేడుచర్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాల్వాయి రంగయ్య-అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు పాల్వాయి గోపాలకృష్ణ, ప్రభాకర్‌ల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. తదనంతరం చిరు వ్యాపారులకు గ్రైండర్లు, గొడుగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ క్యాబినేట్ కోశాధికారి రాచకొండ విజయలక్ష్మి, గరిణె అరుణకుమారి, రాయపూడి భవాని, కందిబండ వాసంతి, లావణ్య, రాచకొండ శ్రీనివాస్‌రావు, కొత్త లక్ష్మణ్, కోటేశ్వర్‌రావు, అశోక్, శ్రీలత, సంధ్య, సుధాకర్, నటరాజ్, రామకోటేశ్వర్‌రావు, పుల్లయ్య, గోపాలకృష్ణ, అంజయ్య, పరమేశం పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న అర్చకులు, ఆర్యవైశ్యులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని శ్రీకోదండ రామాలయంలో గల బాలాలయంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జన్మదినం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకాలు, పుష్పాభిషేకం, పుష్పాలంకరణ, లలితా సహస్రనామ పఠనం, సామూహిక కుంకుమార్చనలు, సాయంత్రం అమ్మవారి పవళింపు సేవ నిర్వహింకారు. పట్టణానికి చెందిన నాగుబండి వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు యర్రా భారతమ్మ, యర్రా శ్రీనివాసరావు, చంద్రశేఖర్, నాగభూషణం, యర్రా వశిష్ట, నాగుబండి హైమవతి, నందగోపాల్, పైడిమర్రి నారాయణరావు, నీలా సత్యనారాయణ, పందిరి సత్యనారాయణ, పైడిమర్రి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ ఎజెండా



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

చిలుకూరు : ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ పార్టీ ఎజెండా అని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం చిలుకూరులోని సీపీఐ భవన్‌లో జరిగిన ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. చిలుకూరు మండలంలో మే నెల 10 నుంచి 12 వరకు ప్రజాచైతన్య యాత్ర నిర్వహించి స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, నాయకులు దొడ్డా వెంకటయ్య, రెమిడాల రాజు, సాహెబ్ అలీ, ఆంజనేయులు, వెంకటయ్య, రామారావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన ఉండాలి



పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జయబాబు, తదితరులు

నేరేడుచర్ల : పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రామాపురంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందని తెలిపారు. కుల వివక్ష లేకుండా అందరూ సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, ఆర్పీ సావిత్రి, వార్డు ప్రజలు కుమారస్వామి, సైదులు, లక్ష్మయ్య, చంద్రయ్య, సరిత, పండు తదితరులు ఉన్నారు.

క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి



ఎంపికైన కబడ్డీ క్రీడాకారులతో నిర్వాహకులు

హుజూర్‌నగర్ : వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని శాంతిరెడ్డి ఫౌండేషన్ సెక్రటరీ సీహెచ్.సుధాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వీవీఎం స్కూల్‌లో ఆదివారం వాలీబాల్, కబడ్డీ వేసవి శిక్షణకు క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణకు ఎంపికైన క్రీడాకారులకు నెల పాటు ఉచిత శిక్షణ, భోజన, వసతి కల్పిస్తామని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ధర్నా



కోదాడఅర్బన్ : అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు



చిలుకూరులో ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



మునగాలలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కోదాడఅర్బన్ : దళిత బంధు పథకంలో లబ్ధిదారుల నుంచి పెద్ద ఎత్తున కమీషన్లు తీసుకున్న ఎమ్మెల్యేలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్‌ల ఆధ్వర్యంలో కోదాడలోని బొడ్రాయి బజార్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఆయా సంఘాల నాయకులు ఏపూరి రాజు మాదిగ, నరేష్, బ్రహ్మం, శ్రీనివాస్, నాగుల్‌మీరా, వెంకటేశ్వర్లు, యేసు, నాగరాజు, వంశీ, రంగా, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ధర్నా

చిలుకూరు : దళిత బంధు యూనిట్ల పంపిణీలో ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఆదివారం స్థానిక హరిజనవాడలోని అంబేద్కర్ విగ్రహం, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితబంధు పథకం అమలులో అవినీతికి పాలప్డిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత బంధును అవినీతికి తావులేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వడ్డేపల్లి కోటేష్, మల్లేపంగు సూరిబాబు, సిద్దెల శ్రీను, ముదిగొండ బాలు, పెద్ద వెంకటేశ్వర్లు, నాగరాజు, తిరపయ్య, ప్రశాంత్, చందు, సైదులు, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకువాలని మండల కేంద్రంలో గల అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ మాట్లాడుతూ దళిత బంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల వివరాలను సీఎం కార్యాలయం నుంచి రాష్ట్ర గవర్నర్ తెప్పించుకొని వారిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, ఎంఎస్పీ మండల కోఆర్డినేటర్ లంజేపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి నాగరాజు, వీహెచ్‌పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షుడు గుర్వయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, ఏసుబాబు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

హుజూర్‌నగర్ : పట్టణంలో పేదలకు, కార్మికులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలో రోడ్ల వెడల్పులో ఇళ్లు కోల్పోయిన వారికి తక్షణమే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని ఆయన కోరారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు



హుజూర్‌నగర్ : దొండపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు



మునగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993- 94 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆనాడు తమకు విద్యనేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అనాటి ఉపాధ్యాయులు తల్లాడ కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, గుమ్మయ్య, శంకరయ్య, పూర్వ విద్యార్థులు గోపాల్‌రావు, సుభాష్‌చంద్రబోస్, బచ్చు అశోక్, సంధ్యారాణి, శెట్టి గిరి, చిల్లంచర్ల నాగరాజు, గట్టు రమేష్ పాల్గొన్నారు.

దొండపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో..

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని దొండపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990- 91 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత స్మృతులను నెమరవేసుకుని, ఒకరినొకరు బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, నర్సింహాచారి, మోహన్‌రెడ్డి, కొండా రామకోటిరెడ్డి, అంజయ్య, పూర్వ విద్యార్థులు కందిబండ నరసింహారావు, విప్పర్ల శ్రీనివాస్, మేకల రామారావు, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురంలో..

చిలుకూరు : మండలంలోని నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 -1998 వరకు చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల జ్ఞాపకాలను నెమరవేసుకుని ఆనందపడ్డారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో..

కోదాడఅర్బన్ : పట్టణంలోని శ్రీ రత్నా విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక అతిథి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. 20 సంవత్సరాల తరువాత కలిసిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను, కరస్పాండెంట్‌ను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారసీతయ్య, పాఠశాల కరస్పాండెంట్ అమరారపు శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు లింగరాజు, సాగర్, గోపి, శ్రీదేవి, ఉమాదేవి, పద్మజ, వెంకటమ్మ, దాసు, వెంకటేష్, కోటేశ్వరి, వసంత, అమూల్య, రేణుక, గాయత్రి, పాపారావు, రవి, రమష్, ఉష పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : సమ్మేళనంలో పాల్గొన్న విజ్ఞాన్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

విజ్ఞాన్ హైస్కూల్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో 2003- 04 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కొత్త శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రామచంద్రరావు, సైదులు, రాజేంద్రప్రసాద్, ధర్మభిక్షం, వీరబాబు, అనంతరెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కోదాడఅర్బన్ : సమ్మేళనంలో రత్నా విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు



చిలుకూరు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మన్ కీ బాత్‌ను వీక్షించిన బీజేపీ నాయకులు



హుజూర్‌నగర్ : మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ నాయకులు హుజూర్‌నగర్‌లో వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, నాయకులు డి.యల్లయ్య, జి.సతీష్, డి.రామరాజు, ఉమామేశ్వరరావు, సీహెచ్.సోమయ్య, ఎం.వెంకటేశ్వర్లు, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని పాత నేరేడుచర్లలో ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమాన్ని శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటు ఇన్‌చార్జ్ స్వామి, యడవల్లి సైదిరెడ్డి, నవీన్‌రెడ్డి, నాగిరెడ్డి, సతీష్, సంజీవరెడ్డి, కార్తీక్, సత్యనారాయణరెడ్డి, లక్ష్మమ్మ, బేబీ, ఆదెమ్మ, దుర్గమ్మ, నవ్య, జ్యోతి, వీరయ్య, తదితరులు ఉన్నారు.

వైభవంగా బ్రహ్మంగారి ఆరాధనోత్సవం



మేళ్లచెరువు : అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌ఐ సురేష్‌యాదవ్, తదితరులు



మునగాల: పూజలు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు

మునగాల : మండల కేంద్రంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి 330వ జీవసమాధి ఆరాధన పూజ కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ, చైర్మన్ ఇనుగుర్తి వీరాచారి, తడకమళ్ల శ్రీనివాసాచారి, వేలది వెంకటప్పచారి, సొల్లేటి వెంకటేశ్వర్లు, మల్లాచారి, వెంకటేశ్వర్లు, నాగార్జున, ఉపేంద్రచారి, నరసింహాచారి, ఓంకారం పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి ప్రాతఃకాల పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎస్‌ఐ సురేష్ యాదవ్, సర్పంచ్ శంకర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో ఆదివారం ఆరాధన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉద్దోజు సూర్యనారాయణచారి, బవవాచారి, పెద్దోజు శ్రీనివాసాచారి, నాగార్జున, వెంకటాచారి, ధర్మాచారి, బ్రహ్మచారి, నర్సింహచారి, కనకాచారి, అప్పాచారి, కనకాచారి, లోకేంద్రాచారి ఉన్నారు.

మే డే వేడుకలను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : మే డే వేడుకలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కోరారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే మేడే వేడుకల్లో అన్ని అనుబంధ కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, యూనియన్ నాయకులు జి.వెంకన్న, ఎస్‌కే ఖాసీం, ఎస్‌కే రఫీ, ఇస్మాయిల్, ఆదాంసాహెబ్ పాల్గొన్నారు.

కోలాటం విజేతలకు బహుమతుల పంపిణీ

మఠంపల్లి : మండల కేంద్రంలోని శుభవార్త చర్చి మహోత్సవాలలో భాగంగా శుభోదయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళల కోలాటం పోటీల విజేతలకు ఆదివారం చర్చి ఆవరణలో జెడ్పీటీసీ జగన్‌నాయక్, ఫాదర్ మార్టిన్‌లు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు గాదె జయభారత్‌రెడ్డి మాట్లాడారు. ప్రథమ బహుమతి రూ.40 వేలను ఆంజనేయ మహిళా కోలాట బృందం గూడూరు క్యాంపు (మిర్యాలగూడ) కైవసం చేసుకుందని తెలిపారు. రెండవ బహుమతి రూ.35వేలను వైఎస్సార్ మహిళా కోలాటం జట్టు పల్నాడు జిల్లా, మూడవ బహుమతి రూ.30 వేలను గరిడేపల్లి జట్టు, 4వ బహుమతి రూ.25 వేలను వాడపల్లి జట్టు, 5వ బహుమతి రూ.20 వేలను వేపలసింగారం టీం, 6వ బహుమతి రూ.15 వేలను రేలారే రేలా కోలాటం జట్టు పొనుగోడు, 7వ బహుమతి రూ.10 వేలను శ్రీరామాంజనేయ జట్టు, 8వ బహుమతి రూ.8వేలను మఠంపల్లి జట్టు, 9వ బహుమతి రూ.5వేలను పొట్లపాడు టీం, 10వ బహుమతి రూ.3 వేలను మాచర్ల కోలాట టీం గెలుపొందినట్లు తెలిపారు. నాయకులు స్రవంతీకిషోర్‌రెడ్డి, శభాష్టియన్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి, జార్జిరెడ్డి, బాల్‌రెడ్డి, కొమ్మారెడ్డి బాలా, సిస్టర్ బాలసుందరి పాల్గొన్నారు.